భారతీయ రిజర్వు బ్యాంకు

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

నవంబర్ 08, 2017.

**దీ సింద్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణా, పై ఆర్.బీ.ఐ (RBI) జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం ,1949 సెక్షన్ 47A(1) (b), రెడ్ విత్ సెక్షన్ 46 (4) **(కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) ప్రకారం, రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా తమకు దఖలుపరచబడిన అధికారాలతో** ది సింద్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణా, పై రూ. 50,000/- (యాభైవేల రూపాయలు) నగదు జరిమానా విధించింది. ఎక్స్పోజరు నియమాలు మరియు చట్టపరమైన / ఇతర నియంత్రణలకు సంబంధించి రిజర్వు బ్యాంకు ఆదేశాలు మరియు నిబంధనలు ఉల్లంఘించినందులకు, ఈ జరిమానా విధించడం జరిగింది.

2. రిజర్వు బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినది. బ్యాంకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన జవాబు, వ్యక్తిగత నివేదనలు మరియు నిజానిజాలు పరిశీలించినప్పుడు, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగ్గవేనని, రిజర్వు బ్యాంకు నిర్ణయానికి వచ్చినది.

అనిరుధ డి. జాధవ్

ప్రెస్ రిలీజ్: 2017-2018/1276

అసిస్టెంట్ మేనేజర్